## ఆంధ్ర ప్రదేశ్ జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము , ఒంగోలు

## విభిన్న ప్రతిభావంతులు బ్యాక్ లాక్ ఉద్యోగాల ప్రకటన

ఆర్.సి.నెం.ఎ/1/2022/SRD తేది: 03.2022

**విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు) బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన – ప్రకాశం జిల్లా 2021-22**

వివిధ శాఖలలో బ్యాక్ లాగ్ ఉద్యోగ నియామకం గురించి ప్రకాశం జిల్లాకు చెందిన నిరుద్యోగ విభిన్న ప్రతిభావంతుల నుండి ఈ క్రింద తెలిపిన వివిధ కేటగిరీలకు రిజర్వ్ చేయబడిన 7 బ్యాక్ లాగ్ పోస్టులకై ధరఖాస్తులు ఆహ్వానించడమైనది. ధరఖాస్తు చివరి తేది: 12 .04.2022 సాయంత్రం 05.00. గంటల లోపు. ధరఖాస్తు చేసిన నాటికి అభ్యర్ధి వయస్సు 18 సంవత్సరములు పైబడి తేది: 01.07.2022 నాటికి 52(42+10) సంవత్సరములు దాటిఉండరాదు.

| క్రమ సంఖ్య | పోస్టుల వివరములు | విద్యార్హత | రిజర్వు చేయబడిన కేటగిరి | | | |
|---|---|---|---|---|---|---|
| | | | దృష్టి లోపము గల దివ్యాంగులు | బధిర మూగ చెవుడు లోపము గల దివ్యాంగులు | శారీరక చలన లోపం గల దివ్యాంగులు | మొత్తము |
| 1 | జూనియర్ అసిస్టెంట్ | ఏదేని డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము | (స్త్రీలు)-1 ఓపెన్-1 (106) | - | - | 2 |
| 2 | మాట్రన్ కం స్టోర్ కీపర్ | ఏదేని డిగ్రీ ఉత్తీర్ణత | (స్త్రీలు)-1 | - | - | 1 |
| 3 | ల్యాబ్ అటెండెన్స్ | 10 తరగతి తో పాటు ఇంటర్ ఒకేషనల్ కోర్స్ నందు మెడికల్ ల్యాబ్ అటెండెన్స్ కోర్స్ నందు ఉత్తీర్ణత అయి ఉండవలెను | (స్త్రీలు)-1 | - | - | 1 |
| 4 | అటెండర్ | 7 వ తరగతి ఉత్తీర్ణత | - | ఓపెన్ -1 | - | 1 |
| 5 | వాటర్ వర్కర్ హెల్పర్ | 7 వ తరగతి ఉత్తీర్ణత | (స్త్రీలు)-1 | - | - | 1 |
| 6 | Other Class iv Employees వాచ్ మేన్ / స్వీపర్ / గార్డెనర్ | 5 వ తరగతి ఉత్తీర్ణత | - | - | ఓపెన్ -1 | 1 |
| | | మొత్తం: | 5 | 1 | 1- | 7 |

Scanned with CamScanner

నియమ నిబంధనలు:

| | |
|---|---|
| 1. | దరఖాస్తు చేసే నాటికి అభ్యర్థి వయస్సు 18 సంవత్సరముల పై బడి తేది 01-07-2022 నాటికి 52(42+10) సంవత్సరములు దాటి ఉండరాదు. |
| 2. | అభ్యర్థి బయోడేటా తో పాటు సదరం వైద్య ధృవీకరణ పత్రం జిల్లా మెడికల్ బోర్డ్ వారిచే జారీచేయబడి శారీరక చలన / దృష్టిలోపం దివ్యాంగులు అయితే కనీస వైకల్యం 40% మరియు బధిర (మూగ, చెవుడు) దివ్యాంగులైతే కనీస వైకల్యం 75%కలిగి ఉండాలి. |
| 3. | అభ్యర్థి నిర్ణీత దరఖాస్తుతో పాటు<br>(1) సదరం వైద్య ధ్రువీకరణ పత్రము, (2) విద్యార్హత ధ్రువీకరణ పత్రములు, మరియు మార్కుల జాబితాలు<br>(3) ఎంప్లాయి మెంట్ కార్డు, (4) 4 నుండి 10వ తరగతి వరకు బోనఫైడ్ ధ్రువ పత్రములు లేదా నివాస ధృవ పత్రములు (5) స్థిర నివాస ధ్రువీకరణ పత్రము మరియు (6) పాస్ పోర్ట్ సైజు ఫోటో మొదలగు వాటి ప్రతులపై గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి పూర్తి చేసిన దరఖాస్తును "సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల,హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ప్రకాశం భవనం, ఒంగోలునకు తేది 12.04.2022 సాయంత్రం 5-00 గంటలలోగా స్వయంగా కాని లేదా తన ప్రతినిధితో కాని వచ్చి దరఖాస్తును పరిశీలింప చేసుకొని సమర్పించి రశీదు పొందగలరు. చివరి తేది తర్వాత వచ్చిన అప్లికేషన్స్ పరిగణలోనికి తీసుకొనబడవు. |
| 4. | ఒకే అభ్యర్థి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేయదలచిన ప్రతి పోస్ట్ నకు విడి విడిగా దరఖాస్తు చేయవలెను. |
| 5. | ఎంపిక విధానము:-<br>***జి.వో.యం.యస్.నెం.2 స్త్రీ, శిశు మరియు వికలాంగుల సంక్షేమ శాఖ, తేది: 19.02.2020 ప్రకారము మహిళలకు ప్రకటించబడిన పోస్టు లకు అర్హులైన అభ్యర్థులు లేనిచో అదే విభాగములో గల పురుష అభ్యర్థులకు నియమించబడును.**<br>1 నుండి 2 పోస్టులకు డిగ్రీలో సాధించిన మార్కులు ఆధారముగా మరియు 4 నుండి 6 వరకు చూపిన పోస్ట్ లకు వైకల్య శాతానికి – 20 మార్కులు, వయస్సునకు – 20 మార్కులు మరియు ఎంప్లాయి మెంట్ సీనియారిటీకి – 10 మార్కులు యిచ్చి వాటి మొత్తంపై వచ్చిన మార్కులు ఆధారంగా మెరిట్ లిస్టు ప్రకటించబడును.<br>3. 10 తరగతి తో పాటు ఇంటర్ ఒకేషనల్ కోర్స్ నందు మెడికల్ ల్యాబ్ అటెండెన్స్ కోర్స్ ఆధారముగా |
| 6. | క్రమ సంఖ్య 1 నుండి 2 వరకు చూపిన పోస్ట్ లకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. ఇందులో మెరిట్ లిస్టులోని పై స్థానాలలో ఉన్న అభ్యర్థులకు NIC ద్వారా కంప్యూటర్ టెస్ట్ నిర్వహించబడును. వారు కంప్యూటర్ టెస్ట్ పాస్ కాని ఎడల మెరిట్ లిస్టులోని తరువాత అభ్యర్థికి అవకాశం యివ్వబడుతుంది. |
| 7. | ఏ పోస్టునకు ఎంపిక అయిన అభ్యర్థి అట్టి ఉద్యోగానికి సంబంధించిన విధులు తానే ఖచ్చితముగా నిర్వర్తించవలసి ఉంటుంది. విధి నిర్వహణలో వైకల్యము కారణము చూపి విధులు నిర్వహించలేను అనరాదు. ఎంపిక ప్రక్రియ రోజే అభ్యర్థి అట్టి ధృవీకరణ పత్రము కమిటీ వారికి అందచేయాలి. |
| 8. | ఏ కారణం చేతనైన ప్రకటించిన అభ్యర్థి తిరస్కరణకు గురైతే మెరిట్ లిస్టు లోని తర్వాత అభ్యర్థిని పరిగణ లోనికి తీసుకొనబడుతుంది. |

Scanned with CamScanner

| | |
|---|---|
| 9. | అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు తిరస్కరించబడును అట్టి దరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు చేయబడవు |
| 10. | ఈ ప్రకటన లోని ఉద్యోగాల సంఖ్య తగ్గవచ్చు లేదా పెరగవచ్చు మరియు మార్పులు, చేర్పులు లేదా పూర్తి ప్రకటనను లేదా ఏదైనా ఒకటి అంతకన్నా ఎక్కువ పోస్టుల నియామక ప్రక్రియ ను రద్దు పరిచే అధికారం జిల్లా కలెక్టర్ వారికి కలదు. |
| 11. | ప్రభుత్వఉత్తర్వుల సంఖ్య 104, తేది 24.3.2000 సాధారణ పరిపాలన యస్. పి. యఫ్.ఎ ప్రకారం అందులు మరియు బదిరుల స్థానిక నివాసము నిర్ణయించబడును. |
| 12 | ఈ నియామక ప్రక్రియలో ఎవరైనా అభ్యర్థులు ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ఎంపికైనట్లయితే అట్టు ఎంపికైన పోస్టులలో నుండి అభ్యర్థి ఆప్షన్ ప్రకారము ఒక పోస్టు కేటాయించి మిగిలిన పోస్టులను మెరిట్ ప్రకారం ఇతరులకు కేటాయించబడును. |
| 13 | ఈ బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన, సూచనలు మరియు దరఖాస్తు ఫారము http://www.prakasam.ap.gov.in వెబ్ సైట్ లో Recruitments నందు SRD-Backlog Vacancies Notification for Differently Abled persons march, 2022 లో పొందగలరు. |

Sd/-

కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్

ప్రకాశం జిల్లా

Scanned with CamScanner